SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 200 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | గురువారం 19-11-2026

ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే అధికారం ప్రభుత్వానికి ఎవరిచ్చారు



- 66 ఏళ్ల లీజు ఎందుకు?
- ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయంపై మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
- ప్రజల సొమ్ముతో నిర్మించిన వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే అధికారం ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయంపై మాజీ మంత్రి మిగతా 2లో

- జంట తుపాన్ల వేళ కర్ణాటక పెద్ద మనసు.. సీఎం డీకే శివకుమార్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు
- విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణలో అండగా నిలిచిన కర్ణాటక సిబ్బంది
- 68 బృందాలుగా 592 మంది ఏపీకి వచ్చి పనులు
- విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించడంలో కీలక పాత్ర
- ఇరు రాష్ట్రాల మధ్య భౌగోళిక, ఆర్థిక, సాంస్కృతిక అనుబంధాలు బలంగా ఉన్నాయన్న చంద్రబాబు
- ఇలాంటి పరస్పర సహకారం ఇరు రాష్ట్రాల మైత్రిని మరింత పటిష్ఠం చేస్తుందని వ్యాఖ్య
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
- పంచాయతీ ఎన్నికలు, రెండో దశ పట్టణ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.

కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

స్థానిక ఎన్నికలపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికలు, రెండో దశ పట్టణ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్ మిగతా 2లో

రాబోయే 23 స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమిని ఆశీర్వదించండి



- స్థానిక ఎన్నికల్లో కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్న మంత్రి నాదెండ్ల
- కూటమి పార్టీలతో జనసేన శ్రేణులు ఐక్యంగా పనిచేస్తున్నాయని వెల్లడి
- రాబోయే 23 మున్సిపాలిటీల్లోనూ కూటమిని గెలిపించాలని పిలుపు
- యువ నాయకత్వానికి కూటమి పార్టీలు పెద్దపీట వేస్తున్నాయన్న నాదెండ్ల

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కూటమి పార్టీల అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించడం పట్ల రాష్ట్ర మంత్రి మిగతా 2లో

దేశ కాలుష్యంలో 40 శాతానికి నేనే బాధ్యుడిని

- పెరుగుతున్న వాహనాలతో వాయు కాలుష్యం తీవ్రం అవుతోందని ఆందోళన
- బయో ఫ్యూయల్స్, ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్న గడ్కరీ
- ఇంధన దిగుమతులు తగ్గించి, దేశీయ ఉత్పత్తిపై దృష్టి సారించాలని సూచన



దేశంలో పెరుగుతున్న వాయు కాలుష్యానికి 40 శాతం మేర రవాణా రంగమే కారణమని, ఆ శాఖా మంత్రిగా దీనికి తానే పూర్తి బాధ్యత వహిస్తున్నానని మిగతా 2లో

విద్వేషం నుంచి విముక్తి కల్పించి ప్రేమను పంచడమే తన విధి

- సోనియా గాంధీ పుస్తకావిష్కరణలో తల్లిదండ్రుల అనుబంధాన్ని గుర్తుచేసుకున్న రాహుల్
- తల్లిదండ్రుల భోజన సమయాల గురించి మాట్లాడిన వ్యాఖ్యలపై విమర్శలు
- విమర్శలకు కౌంటర్‌గా ఎక్స్‌లో శివపార్వతుల శిల్పం ఫొటో పోస్ట్ చేసిన ప్రతిపక్ష నేత



తల్లిదండ్రులైన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, సోనియా గాంధీల మధ్య ఉన్న అనుబంధంపై తాను చేసిన వ్యాఖ్యలపై వచ్చిన విమర్శలకు లోక్‌సభ ప్రతిపక్ష నేత మిగతా 2లో

ఏపీ టన్నెల్ ప్రాజెక్ట్‌పై తెలంగాణ సర్కార్ ఎందుకు మౌనంగా ఉంది?



- రేవంత్ రెడ్డి ఒక్క క్షణం కూడా పదవిలో ఉండడానికి అర్హుడు కాదు
- నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ జలాల వివాదంపై కవిత స్పందన
- రేవంత్ రెడ్డి అనుమతితోనే ఈ పనులు జరుగుతున్నాయా అని నేరుగా ప్రశ్న
- భారీ నిర్మాణ పనులపై ప్రభుత్వానికి కనీస నిఘా సమాచారం లేదా అని నిలదీత

నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టన్నెల్ పనులు చేపట్టినా రేవంత్ ప్రభుత్వం మౌనంగా ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత విమర్శించారు. పొరుగు రాష్ట్రం ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టు పనులు చేపడుతున్నా రేవంత్ ప్రభుత్వం ప్రభు త్వం ఎందుకు మిగతా 2లో

- తెలంగాణలో 'ఇందిరమ్మ కుటుంబ బీమా'.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- కోటి కుటుంబాలకు రూ. 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం
- ప్రస్తుత ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు
- నవంబర్ 19న సిద్దిపేటలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం
- అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీకి ఆదేశం
- ప్రస్తుత లబ్ధిదారులకు నష్టం జరగకుండా చూడాలని స్పష్టత
- సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన భవనాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం వర్చువల్‌గా ప్రారంభించనున్నారు.
- భక్తుల సౌకర్యార్థం నిర్మించిన క్యూకాంప్లెక్స్, ధర్మశాల భవనాలను ప్రారంభించనుండటంతో ఆలయ అభివృద్ధిపై భక్తుల్లో ఆసక్తి నెలకొంది.
- కొమురవెల్లి మల్లన్న క్షేత్రానికి రోజురోజుకూ భక్తుల తాకిడి పెరుగుతోంది.

రాష్ట్ర ప్రభుత్వం మల్లన్న ఆలయాన్ని

మాస్టర్ ప్లాన్‌లో చేర్చింది.

కొత్త భవనాలను ప్రారంభించనున్న సీఎం రేవంత్!



సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన భవనాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. భక్తుల సౌకర్యార్థం నిర్మించిన క్యూకాంప్లెక్స్, ధర్మశాల భవనాలను ప్రారంభించ నుండటంతో ఆలయ అభివృద్ధిపై భక్తుల్లో ఆసక్తి నెలకొంది.కొమురవెల్లి మల్లన్న క్షేత్రానికి రోజురోజుకూ భక్తుల తాకిడి పెరుగుతోంది. సంక్రాంతి నుంచి ఉగాది వరకు కొనసాగే బ్రహ్మోత్సవాలకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. మూడు నెలల పాటు వైభవంగా జరిగే జానపద బ్రహ్మోత్సవాలకు సుమారు 30 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. ఈ క్షేత్రానికి ఏటా రూ.25 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు ఆదాయం మిగతా 2లో

దూసుకొస్తున్న ఆక్వాన్ తుపాను.. ప్రజల ప్రాణాలే తొలి ప్రాధాన్యత



- శుక్రవారం మధ్యాహ్నం తీరం దాటనున్న అక్వాన్ తుఫాను
- అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన అనిత
- విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడి
- బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను తీవ్ర తుపానుగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది.

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను తీవ్ర తుపానుగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ఈ తుపాను ముప్పుపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో అధికారు లతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉండటంతో రాబోయే 48 గంటల పాటు రాష్ట్ర యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ప్రస్తుతం ఈ తుపాను మిగతా 2లో

అగ్నిప్రమాదంలో వలలు కోల్పోయిన మత్స్యకారులకు అండగా నిలవండి

పరిహారం చెల్లించే ఏర్పాటు చేయండి

- ఘటనపై ప్రకాశం జిల్లా కలెక్టర్ నుంచి వివరాలు తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్
- ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం కె. పల్లెపాలెంలో అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో మత్స్యకారులు షెడ్లలో ఉంచిన వలలు దగ్ధమైన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు విచారం వ్యక్తం చేశారు.
- ఘటనపై ప్రకాశం జిల్లా కలెక్టర్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు.



ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం కె. పల్లెపాలెంలో అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో మత్స్యకారులు షెడ్లలో ఉంచిన వలలు దగ్ధమైన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు విచారం వ్యక్తం చేశారు. ఘటనపై ప్రకాశం జిల్లా కలెక్టర్ ద్వారా మిగతా 2లో

గత ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి వల్లే తెలంగాణకు ఎక్కువ నష్టం జరుగుతోంది

- కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్న కేటీఆర్
- సాగర్ ప్రాజెక్టు నుంచి ఏపీ 90 టీఎంసీల నీటి మళ్లింపునకు యత్నిస్తోందని ఆరోపణ
- జల్ జీవన్ మిషన్ పేరుతో నీటి వినియోగానికి కేంద్రం సహకరిస్తోందని విమర్శ

తెలంగాణ సాగునీటి, తాగునీటి ప్రయోజ నాలను దెబ్బతీసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలం గాణ భవన్‌లో మీడియాతో మిగతా 2లో

మహిళలపై జరిగే అవమానాలను రాజకీయాలకు

అతీతంగా ఖండించాల్సిన బాధ్యత లేదా?

లోకేష్‌పై కొడాలి నాని ఆగ్రహం

- ఎన్నికల స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరిగితే వైఎస్సార్‌సీపీదే విజయం
- వైఎస్ భారతిని తిడితే ఎందుకు ఖండించడం లేదు?
- విద్యార్థులకు కూటమి ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.9,600 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిల గురించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రశ్నిస్తే, మంత్రి నారా లోకేష్ ఇప్పటికే చెల్లించామని పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటని మాజీ మంత్రి కొడాలి నాని మండిపడ్డారు.

విద్యార్థులకు కూటమి ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.9,600 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిల గురించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రశ్నిస్తే, మంత్రి నారా లోకేష్ ఇప్పటికే చెల్లించామని పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటని మాజీ మంత్రి కొడాలి నాని మండిపడ్డారు. బకాయిలను చెల్లించకుండా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని, మిగతా 2లో

దేశ కాలుష్యంలో 40 శాతానికి నేనే బాధ్యుడిని

కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఢిల్లీలో జరిగిన 14వ సీఐఐ బయోఎనర్జీ సదస్సులో గడ్కరీ ప్రసంగించారు. "దేశవ్యాప్తంగా అత్యాధునిక రహదారుల నిర్మాణం జరుగుతోంది. ఫలితంగా వాహనాల సంఖ్య పెరిగి, వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. రవాణా శాఖ మంత్రిగా దేశంలో నెలకొన్న 40 శాతం వాయు కాలుష్యానికి నేనే బాధ్యత వహిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఆటోమొబైల్ పరిశ్రమ విలువ రూ. 14 లక్షల కోట్ల నుంచి రూ. 22 లక్షల కోట్లకు చేరిందని, జపాన్‌ను వెనక్కి నెట్టి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్‌గా అవతరించిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.భారత్ తన ఇంధన అవసరాల కోసం 87 శాతం మేర దిగుమతులపైనే ఆధారపడుతోందని, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారుగా ఉందని గడ్కరీ తెలిపారు. దిగుమతులను తగ్గించి కాలుష్యాన్ని నియంత్రించాలంటే ఇథనాల్, బయోగ్యాస్, హైడ్రోజన్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలపై పెట్టుబడులు పెంచడం అనివార్యమని పేర్కొన్నారు.

విద్వేషం నుంచి విముక్తి కల్పించి ప్రేమను పంచడమే తన విధి

రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రేమను వ్యక్తపరచడం, అనుభవించడం అనే అంశంపై ఆయన ఒక రాజకీయ ప్రకటనను విడుదల చేస్తూ, దానికి సంబంధించి ఒక ఆలయ శిల్పం ఫొటోను జతచేశారు.సోనియా గాంధీ జీవిత అనుభవాలతో రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' అనే పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సోమవారం రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ సందర్భంగా తన తల్లిదండ్రుల మధ్య ఉన్న ప్రేమానురాగాలను ఆయన గుర్తుచేసుకున్నారు. భోజనం చేసే ప్రతిసారీ తన తండ్రి రాజీవ్ గాంధీ ఒళ్లో తల్లి సోనియా గాంధీ కూర్చునేవారని రాహుల్ పేర్కొన్నారు. "ప్రతి రోజూ భోజన సమయంలో నాన్న ఉండేవారు, నాన్న ఒళ్లో అమ్మ కూర్చునేది" అని రాహుల్ అనడంతో, వేదికపై ఉన్న సోనియా గాంధీ కాస్త ఇబ్బందిగా నవ్వారు. సాధారణంగా ఇతర కుటుంబాల్లో ఇలాంటి దృశ్యాలు కనిపించవని ఆ తర్వాత తనకు అర్థమైందని, చిన్నతనంలో ఇది సాధారణ విషయమే అనుకుని ఒక స్నేహితుడిని వారి తల్లిదండ్రుల గురించి కూడా అలాగే ప్రశ్నించానని రాహుల్ వివరించారు.

ఏపీ టన్నెల్ ప్రాజెక్ట్‌పై తెలంగాణ సర్కార్ ఎందుకు మౌనంగా ఉంది?

నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని నిలదీశారు. నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుండి అక్రమంగా నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం భారీ టన్నెల్ ప్రాజెక్ట్ చేపట్టినా తెలంగాణ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అనుమతితోనే ఏపీ ప్రభుత్వం ఈ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టిందా? అని నిలదీశారు. ఏపీ ప్రభుత్వం ఇంత భారీ ఎత్తున ప్రాజెక్టు పనులు చేస్తున్నా తెలంగాణ ప్రభుత్వానికి కనీస సమాచారం లేదా? అంటూ మండిపడ్డారు. నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుండి అక్రమంగా నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం భారీ టన్నెల్ ప్రాజెక్ట్ చేపట్టినా తెలంగాణ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని టీఆర్ఎస్ అధినేత్రి కవిత ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతితోనే ఏపీ ప్రభుత్వం ఈ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టిందా? అని ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వం ఇంత భారీ ఎత్తున ప్రాజెక్టు పనులు చేస్తున్నా తెలంగాణ ప్రభుత్వానికి కనీస సమాచారం లేదా? అని అడిగారు.అదే నిజమైతే మన నిఘా వ్యవస్థ ఏం చేస్తున్నట్టు!? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ అక్రమ ప్రాజెక్టుపై కనీస సమాచారం లేదంటే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఒక్క క్షణం కూడా పదవిలో ఉండడానికి అర్హుడు కాదంటూ ఫైర్ అయ్యారు. వెంటనే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి.. ఎలాంటి అనుమతులు లేకుండా ఏపీ చేపట్టిన అక్రమ ప్రాజెక్టు పనులను అడ్డుకునేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కవిత డిమాండ్ చేశారు.

దూసుకొస్తున్న ఆక్వాన్ తుపాను.. ప్రజల ప్రాణాలే తొలి ప్రాధాన్యత

గంటకు 3 కిలోమీటర్ల మందగమనంతో కదులుతూ మరింత బలపడుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది శుక్రవారం మధ్యాహ్నానికి నెల్లూరు – విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని, కొన్ని సమయాల్లో గాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వివరించారు.ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని హోంమంత్రి ఆదేశించారు. అత్యవసర సహాయక చర్యల కోసం 13 ఎన్డీఆర్ఎఫ్, 11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు స్థానిక అగ్నిమాపక సిబ్బందిని క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. విపత్తును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రజల భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యత అని... ప్రజలకు పూర్తిగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. ప్రజలు సోషల్ మీడియా వదంతులను నమ్మవద్దని, సమాచారం కోసం విపత్తు నిర్వహణ హెల్ప్‌లైన్ నంబర్ 1070 లేదా టోల్ ఫ్రీ నంబర్ 18004250101 ద్వారా సంప్రదించాలని ప్రభుత్వం సూచించింది.బంగాళాఖాతంలో అక్వాన్ తీవ్ర తుపానుగా బలపడిన నేపథ్యంలో హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. మందగమనంగా అక్వాన్ గంటకు 3 కి.మీ వేగంతో కదులుతోందని అధికారులు తెలిపారు. ఎల్లుండి (నవంబర్ 20) మధ్యాహ్నానికి తీరం దాటే అవకాశం ఉందని.. తీరం దాటే సమయంలో 100–120 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే ఛాన్స్ ఉన్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో 48 గంటలపాటు రాష్ట్ర యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. అత్యవసర సహాయక చర్యల కోసం 13 చీన=ఖీ, 11 ాన=ఖీ, స్థానిక అగ్నిమాపక బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.తుపాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో రేపు, ఎల్లుండి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అనిత తెలిపారు. ఉత్తరాంధ్రపై తుపాను ప్రభావం ఎక్కువగా ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తీర ప్రాంత ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దన్నారు. వర్షాలు, ఈదురుగాలుల దృష్ట్యా రైతులు వ్యవసాయ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారిక హెచ్చరికలను మాత్రమే నమ్మాలి, వదంతులు నమ్మవద్దని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలు అధికార యంత్రాంగం సూచించిన వెంటనే పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం టోల్-ఫ్రీ నంబర్లు 112, 1070, 18004250101 లను సంప్రదించాలని హోంమంత్రి తెలిపారు. విద్యుత్ అంతరాయం, చెట్లు కూలడం, నీటి నిల్వ, ఇతర సమస్యలపై మన మిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 కు తక్షణమే సమాచారం ఇవ్వాలన్నారు. అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు 24/7 పని చేయాలని ఆదేశించారు.

ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే అధికారం ప్రభుత్వానికి ఎవరిచ్చారు

పేర్ని నాని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే అధికారం ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని, లేదంటే ప్రజాసంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. వచ్చే నెలలో టెండర్ల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం చూస్తోందని, నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.మాజీ మంత్రి పేర్ని నాని తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీ కలిసి కూటమి కట్టారు. కేంద్రంలో, రాష్ట్రంలో తమదే అధికారం అంటూ ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారు. అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆస్తులను అమ్ముకోవడమే పనిగా పెట్టుకున్నారు. సమాజ హితం కోరే పలువురు అభ్యంతరం చెబుతున్నా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నాలను ప్రభుత్వం ఆపడం లేదని మండిపడ్డారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను 66 ఏళ్ల పాటు ప్రైవేటు సంస్థలకు అప్పగించడంపై పేర్ని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. అప్పటికి ఎవరు ఉంటారో, ఎవరు ఉండరో తెలియని పరిస్థితుల్లో ఇంత సుదీర్ఘ కాలానికి ప్రజల ఆస్తులను ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. కేంద్రం నుంచి వయబిలిటీ గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్) ఇస్తామని చెబుతున్నారని, రెండేళ్ల పాటు జీతాలు కూడా ఇస్తామని అంటున్నారని పేర్కొన్నారు. అయితే, మెడికల్ కాలేజీల నిర్మాణానికి, నిర్వహణకు అవసరమైన ప్రజాధనాన్ని ఎవరు సమకూరుస్తారని నిలదీశారు. చంద్రబాబు హెరిటేజ్ సొమ్ము ఇస్తారా? పవన్ కల్యాణ్ సినిమాల ద్వారా సంపాదించిన డబ్బు ఇస్తారా? లేక ప్రధాని మోదీ, అమిత్ షా, మంత్రి సత్యకుమార్ యాదవ్ తమ జేబుల్లోంచి నిధులు ఇస్తారా? అంటూ ప్రశ్నించారు. ప్రైవేటు మెడికల్ కాలేజీల్లోనే సీట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్నారని, లక్షల రూపాయలు వసూలు చేసే నారాయణ, చైతన్య విద్యాసంస్థలను నియంత్రించలేని ప్రభుత్వం.. ప్రభుత్వ కాలేజీల్లో సగం సీట్లను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ఎలా పర్యవేక్షిస్తుందని ప్రశ్నించారు.రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని పూర్తిగా నిర్వీర్యం చేశారని నాని ఆరోపించారు. ఎమ్మెల్యేల సిఫార్సులు ఉంటే తప్ప పేదలకు అరకొర వైద్యం కూడా అందని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులు అందుబాటులోకి వస్తే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేశ్, సత్యకుమార్ యాదవ్‌కు అనారోగ్యం వస్తే హెలికాప్టర్లలో హైదరాబాద్‌కు వెళ్తారని, పవన్ కల్యాణ్‌కు ఏదైనా సమస్య వస్తే ముంబైకి వెళ్తారని వ్యాఖ్యానించారు. మరి పేద ప్రజలు వైద్యం కోసం ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు.

రాబోయే 23 స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమిని ఆశీర్వదించండి

నాదెండ్ల మనోహర్ హర్షం వ్యక్తం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే మరోసారి ప్రజలు కూటమి పక్షాన స్పష్టమైన తీర్పు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కూడా పాల్గొన్నారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి సర్కారు పనిచేస్తోందని పునరుద్ఘాటించారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన స్ఫూర్తిని మున్ముందూ కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలో జరగనున్న 23 స్థానిక సంస్థలు, అలాగే పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే తరహాలో ప్రజలు కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తు, యువత ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పార్టీలన్నీ పూర్తి ఐక్యతతో ముందుకు సాగుతున్నాయని చెప్పారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో జరిగిన విధ్వంసం, అవినీతితో ప్రజలు విసిగిపోయారని, కూటమి ప్రభుత్వ ఏర్పాటు తర్వాత స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య వాతావరణం నెలకొందని తెలిపారు. గ్రామాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించే ప్రజలు ఈ స్థానిక ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారని ఆయన స్పష్టం చేశారు.కూటమి ఐక్యతను చాటేలా క్షేత్రస్థాయిలో జనసేన శ్రేణులు అంకితభావంతో పనిచేస్తున్నాయని నాదెండ్ల మనోహర్ తెలిపారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఎన్డీయే అభ్యర్థులు ఎక్కడ పోటీ చేసినా, వారి గెలుపు కోసం జనసేన నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం మల్లన్న ఆలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో చేర్చింది.

సమకూరుతున్నప్పటికీ, భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు మాత్రం పూర్తిస్థాయిలో అందుబాటులో లేవనే అభిప్రాయం ఉంది.

రూ.100 కోట్ల అభివృద్ధి పనులపై భక్తుల ఆశలు

భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అభివృద్ధి, వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం మల్లన్న ఆలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో చేర్చింది. ఆలయ పరిసరాల్లో సర్వే నిర్వహించి రోడ్ల విస్తరణ, ధర్మశాలలు, తాగునీటి సౌకర్యం, పార్కింగ్, డార్మెటరీ హాళ్లు, ఘాట్ రోడ్డు, మరుగుదొడ్లు, గోసంరక్షణ, మల్లన్న చెరువు అభివృద్ధి, సీసీ రోడ్ల తదితర పనులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించారు. ఈ అభివృద్ధి పనులకు సుమారు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేస్తారని భక్తులు, స్థానికులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా పర్యటనతో మల్లన్న ఆలయ అభివృద్ధిపై ఆశలు మరింత పెరిగాయి.

కోట్లాది రూపాయలతో నిర్మించిన భవనాల ప్రారంభోత్సవం

మల్లన్న ఆలయంలో భక్తుల సౌకర్యార్థం రూ.12 కోట్లతో నూతనంగా నిర్మించిన క్యూకాంప్లెక్స్ భవనాన్ని సీఎం ప్రారంభించనున్నారు. అలాగే ఎస్‌డీఎఫ్ నిధులు రూ.6.80 కోట్లు, దేవాలయ నిధులు రూ.7.55 కోట్లతో.. మొత్తం రూ.14.35 కోట్ల వ్యయంతో బండగుట్టపై నిర్మించిన 50 గదుల ధర్మశాల భవనాన్ని కూడా వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఈ నూతన భవనాలు అందుబాటులోకి రావడంతో మల్లన్న దర్శనానికి వచ్చే భక్తులకు క్యూలైన్లు, వసతి విషయంలో మరింత సౌకర్యం కలగనుంది.తెలంగాణలోని కోటి పేద కుటుంబాలకు రూ. 5 లక్షల జీవిత బీమా కల్పించేలా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని' విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అన్ని బీమా పథకాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.తన నివాసంలో 'ఇందిరమ్మ బీమా', 'ఇందిరమ్మ చీరల పంపిణీ'పై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం వివిధ శాఖల ద్వారా రూ. 2 లక్షల వరకు జీవిత బీమా, రూ. 10 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం అందుబాటులో ఉందని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. ఈ పథకాలన్నింటినీ ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకువచ్చి, జీవిత బీమా మొత్తాన్ని రూ. 5 లక్షలకు పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. అయితే, ప్రమాద బీమా ప్రయోజనాలు యథాతథంగా కొనసాగుతాయని, ప్రస్తుత లబ్ధిదారులెవరూ నష్టపోకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు.మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న సిద్దిపేటలో నిర్వహించనున్న బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఈ పథకం దరఖాస్తుల ప్రక్రియను అధికారికంగా ప్రారంభించనున్నారు. దరఖాస్తులను గ్రామస్థాయిలో అందుబాటులో ఉంచాలని, ఈ పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఇదే సమావేశంలో, అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారు. చీరలను తక్షణమే అన్ని జిల్లాలకు తరలించాలని, పంపిణీ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు మహిళలకు అండగా నిలిచేలా తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమైంది. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అందించేలా ఇందిరమ్మ బీమా పథకాన్ని అమలు చేయనుంది. ఈ మేరకు బీమా పథకాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.అయితే, ప్రస్తుతం అందిస్తున్న రూ.2 లక్షల జీవిత బీమాను రూ.5 లక్షలకు పెంచాలని సీఎం సూచించారు. అలాగే ప్రమాద బీమా కింద అందించే రూ.10 లక్షల మొత్తాన్ని యథాతథంగా కొనసాగించాలని స్పష్టం చేశారు. నవంబర్ 19న సిద్ధిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తును విడుదల చేయనున్నారు.ఈ పథకం ద్వారా ఉపాధి హామీ కూలీలతో పాటు లక్షలాది పేద కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. అయితే, ఇప్పటికే బీమా భద్రత పొందుతున్న వారిలో ఏ ఒక్కరూ కొత్త విధానంలో లబ్ధికి దూరం కాకూడదని సీఎం స్పష్టం చేశారు. అర్హులందరికీ బీమా రక్షణ కల్పించాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. చీరల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నిర్వహించిన ఆయన.. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన ఓట్ల శాతం కంటే ఇప్పుడు గణనీయంగా ఎక్కువ ఓట్లు సాధించాలని సూచించారు. స్థానిక ఎన్నికలు కూటమి బలాన్ని నిరూపించు కోవడానికి మంచి అవకాశమని పేర్కొన్నారు.కూటమి పార్టీల మధ్య ఐక్యత శాశ్వతంగా ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పొత్తు ధర్మానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రతి ఎన్నికలోనూ విజయం సాధించ డమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఏ ఒక్క వార్డులో ఓటమి ఎదురైనా అందుకు గల కారణాలను విశ్లేషిస్తానని తెలిపారు. గ్రామాల్లో, నియోజకవర్గాల్లో నాయకుల మధ్య ఉన్న ఐక్యతను పరిశీలించి, దానికి అనుగుణంగా తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. రాజకీయ ముసుగులో వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా వ్యవహరించే వారికి ప్రజలే తగిన సమాధానం చెప్పేలా వాస్తవాలను వివరిం చాలని పార్టీ శ్రేణులకు సూచించారు.వైఎస్ షర్మిల కుమార్తె పెళ్లి పిలుపు కోసం వచ్చిన సందర్భంపై సాక్షిలో వచ్చిన కథనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వం లేకుండా తల్లి, చెల్లిని అగౌరవపరుస్తున్నారని ఫైర్ అయ్యారు. తల్లి, చెల్లిని అగౌరవపరిచేవారు రాజకీయ ముసుగులో ఉన్నారని వ్యాఖ్యానించారు. సొంత చెల్లి వ్యక్తిత్వాన్ని కించపరిచేవారు రాజకీయాలకు అనర్హులన్నారు. ఈ విషయంపై ప్రజలకు వాస్తవాలు అర్థమయ్యేలా చెప్పాలని పార్టీ శ్రేణులకు సూచించారు.బుధవారం టీడీపీ శ్రేణులతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ, 2వ దశ పట్టణ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. తదుపరి ఎన్నికల్లోనూ గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని సూచించారు. కూటమి సత్తా చాటేందుకు స్థానిక ఎన్నికలు సదావకాశంగా చెప్పుకొచ్చారు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం కంటే ఇప్పుడు గణనీయంగా పెరగాలన్నారు.కూటమి పొత్తు ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పొత్తు ధర్మానికి కట్టుబడి ఉండాలని.. ప్రతి ఎన్నికలో విజయం కూటమిదే కావాలని ఆకాంక్షించారు. ఏ ఒక్క వార్డులో ఓడినా ఎందుకు ఓడిపోయామో విశ్లేషిస్తామని తెలిపారు. గ్రామాల్లో, నియోజకవర్గాల్లో ఐక్యతను విశ్లేషించి అందుకనుగుణంగా తదుపరి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. 'మన ఐక్యత శాశ్వతం కావాలి' అని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌ను అతలాకుతలం చేసిన 'అర్నబ్', 'మురసు' జంట తుపాన్ల విధ్వంసం నుంచి కోలుకునే క్రమంలో విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు సకాలంలో అండగా నిలిచిన కర్ణాటక ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌కు బుధవారం ఆయన అధికారిక లేఖ రాశారు. విపత్తు వేళ పొరుగు రాష్ట్రం చూపిన చొరవ, తక్షణ స్పందనను ఆయన లేఖలో ప్రత్యేకంగా ప్రశంసించారు.జంట తుపాన్ల తీవ్రతకు ఏపీలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిని సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. సంక్షోభ సమయంలో కర్ణాటక ప్రభుత్వం వెంటనే స్పందించి 68 బృందాలుగా 592 మంది విద్యుత్ సిబ్బందిని ఆంధ్రప్రదేశ్‌కు పంపించింది. స్థానిక సిబ్బందితో కలిసి ప్రతికూల పరిస్థితుల్లో పనిచేసిన కర్ణాటక బృందాలు విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించాయని చంద్రబాబు కొనియాడారు.ఏపీ సీపీడీసీఎల్ పరిధిలోనే తుపాన్ల విధ్వంసం తీవ్రస్థాయిలో కనిపించింది. 'అర్నబ్' తుపాను కారణంగా 1,333 గ్రామాలు, 'మురసు' దాటికి 1,825 గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అలాగే అర్నబ్ ప్రభావంతో 1,852 స్తంభాలు, మురసు ప్రభావంతో ఏకంగా 7,850 స్తంభాలు విరిగిపడటంతో విద్యుత్ వ్యవస్థకు పెను నష్టం వాటిల్లింది. ఏపీ సీపీడీసీఎల్ పరిధిలో అర్నబ్ తర్వాత 165 బృందాల్లో 1,580 మంది, మురసు తర్వాత 390 బృందాల్లో 3,292 మంది స్థానిక సిబ్బంది రంగంలోకి దిగగా, కర్ణాటక నుంచి వచ్చిన బృందాలు వారికి అదనపు బలాన్ని చేకూర్చాయని సీఎం వివరించారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అందించుకునే ఇలాంటి పరస్పర సహకారం ఇరు రాష్ట్రాల మైత్రిని మరింత పటిష్టం చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కర్ణాటకకు ఎటువంటి విపత్తులు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా సిబ్బంది, యంత్ర పరికరాలు, అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని లేఖలో హామీ ఇచ్చారు.ఇవాళ సాయంత్రానికి వాయుగుండంగా ఆ తదుపరి తుపానుగా బలపడే సూచనలు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు.తుపాను పరిస్థితిని ఎప్పటి కప్పుడు అంచనా వేస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. కేంద్ర బృందం చేసిన సిఫార్సులను కూడా పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆజ్ఞాపించారు. ఈ నెల 19, 20వ తేదీల్లో కోస్తాంధ్ర తీరంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. అర్నబ్ తరహాలోనే ఈ తుపాను ప్రభావం కూడా ఉండే అవకాశం ఉందని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. కోనసీమ, కాకినాడ, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు సహా వివిధ జిల్లాల్లో ప్రభావం ఉంటుందని అధికారులు వెల్లడించారు.ఈ నెల 20వ తేదీన కోస్తాంధ్ర తీరాన్ని తీవ్ర తుపాను తాకనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ముప్పు పొంచి ఉన్నందున క్షేత్రస్థాయిలో అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికా రులను ఆదేశించారు.

అగ్నిప్రమాదంలో వలలు కోల్పోయిన మత్స్యకారులకు అండగా నిలవండి

వివరాలు తెలుసుకు న్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులంతా వలలు పెడ్లలో ఉంచుకోగా , అర్ధరాత్రి

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ప్యాపిలి వైశాలి ఎంపిక

జిల్లా స్థాయి పోటీల్లో మూడు పతకాలు.

ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అభినందనలు



ప్యాపిలి, నవంబర్ 18 (సీమ కిరణం న్యూస్) : రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని వైశాలి ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. కర్నూలు పట్టణంలోని కిసాన్ ఘాట్ సమీపంలో గల స్విమ్మింగ్ పూల్‌లో నవంబర్ 17న నిర్వహించిన ఉమ్మడి కర్నూలు జిల్లా అండర్-19 స్విమ్మింగ్ పోటీల్లో వైశాలి ప్రతిభ చాటింది. కళాశాలలో సీఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వైశాలి 100 మీటర్ల ఫ్రీ స్టైల్, 50 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగాల్లో ప్రథమ స్థానం, 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించింది. దీంతో ఈ నెల 21న తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు తమకు ఇష్టమైన క్రీడల్లోనూ రాణించి కళాశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనంతమ్మ, నవీన పాటి, మద్దిలేటి, వెంకటరమణ, ఓబులేసు, శంకరయ్య, వెంకటేశ్వర్లు, ముస్తాక్, మురళీమోహన్ గౌడ్, సురేష్, మంజునాథ్, వన్నూర్ తదితరులు పాల్గొని వైశాలిని అభినందించారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్



ప్యాపిలి నవంబర్ 18 (సీమ కిరణం న్యూస్) : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోతుదొడ్డి, ప్యాపిలి క్లస్టర్ల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ ప్యాపిలి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. పోతుదొడ్డి క్లస్టర్‌లోని జెడ్పీ హైస్కూల్, ఎలిమెంటరీ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడి మౌలిక వసతులను పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతర ప్యాపిలి క్లస్టర్ పరిధిలోని జెడ్పీ హైస్కూల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని వసతులు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

అలెబాద్ కొండ ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారుల మెరుపు దాడులు

1,600 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం





ప్యాపిలి, నవంబర్ 18 (సీమ కిరణం న్యూస్) : ప్యాపిలి మండలంలోని అలెబాద్ కొండ ప్రాంతాల్లో ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన రెండు ప్రాంతాల్లోని మొత్తం 1,600 లీటర్ల ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. కర్నూలు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆర్. హనుమంతరావు, నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించారు. కర్నూలు ఎన్ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ యం. సుభాషిణి, నంద్యాల స్క్వాడ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ దాస్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో ఎస్ఐలు ఓ. సోమశేఖర్, మారుతి ప్రసాద్, వెంకటేశ్వర్లు, సిబ్బంది సుధాకర్ రెడ్డి, ఉమాకాంత రెడ్డి, గోపాల్ సింగ్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో ఈనెల 19న ఎంపీపీ ప్రత్యేక సమావేశం

వెల్దుర్తి, నవంబర్ 18 (సీమకిరణం న్యూస్): కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 19వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ప్రిసైడింగ్ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుని ఎన్నికతో పాటు మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కావున వెల్దుర్తి మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులందరూ నిర్దీత సమయానికి తప్పనిసరిగా హాజరై ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని ప్రిసైడింగ్ అధికారి కోరారు.

ఊరి అభివృద్ధే అజెండా.. ప్రజాసేవే లక్ష్యం

















అధికారం లేకున్నా అభివృద్ధి బాటలో అడుగులు.. నాలుగు గ్రామాల ప్రగతికి కోట్లలో చేయూత!

నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు.. పేద విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు

ఆలయాలు, తాగునీరు, వ్యవసాయ రహదారులకు ఆర్థిక సహకారం

ప్రజల మధ్య ఉంటూ.. పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్న బొమ్మన మధుమోహన్ రెడ్డి

కర్నూలు ప్రతినిధి, నవంబర్ 18, (సీమకిరణం న్యూస్) : పదవి ఉంటేనే ప్రజలకు సేవ చేయాలా..? అధికారం ఉంటేనే అభివృద్ధి పనులు చేపట్టాలా..? అన్న ఆలోచనలకు భిన్నంగా సాగుతున్నారు బొమ్మన మధుమోహన్ రెడ్డి. తాను సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని పుట్టిన ఊరితోపాటు చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి వెచ్చిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. స్వగ్రామం ఉప్పలపాడుతో పాటు ఉయ్యాలవాడ, ఎన్.కొంతలపాడు, బుక్కాపురం గ్రామాల అభ్యున్నతికి తనవంతు సహకారం అందిస్తున్నారు. రాజకీయ నాయకుడి తరహాలో ప్రజల సమస్యలపై స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. మాటలకే పరిమితం కాకుండా చేతల్లో సేవను చూపిస్తున్నారు.

నాలుగు గ్రామాల అభివృద్ధికి 5 కోట్ల చేయూత!

గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారం నుంచి ఆలయాల అభివృద్ధి వరకు అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఉప్పలపాడులో కర్రెమ్మ, మారెమ్మ, సుంకులమ్మ ఆలయాల నిర్మాణానికి రూ.7 లక్షలు ఖర్చు చేశారు. ఉయ్యాలవాడలో రూ.6 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. కొండపై వెలసిన వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బోరు, మోటారు ఏర్పాటు చేయించారు. వాల్మీకి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ, అభివృద్ధి పనులకు రూ.5 లక్షలతో భూమిపూజ చేశారు. ఉప్పలపాడులో దర్గా నిర్మాణానికి రూ.6 లక్షలు అందించారు.

యువత భవిష్యత్తుకు భరోసా.. ఉద్యోగాల కల్పనకు కృషి!

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న యువతకు అండగా నిలుస్తున్నారు. పేద కుటుంబాలకు చెందిన ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించి విద్యాభివృద్ధికి తోడ్పడ్డారు. విప్రో, ట్యాబ్, జెమిని, ఇన్ఫోసిస్ వంటి సంస్థల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సహకరించారు. యువతకు ఉపాధి లభిస్తే కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు.

రైతుల బాటకు రహదారులు.. పేదల ఇంటికి ఆర్థిక సాయం!

రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో వ్యవసాయ రహదారుల నిర్మాణానికి సహకరిస్తున్నారు. ఎన్.కొంతలపాడు గ్రామంలో గోశాల భవనాల నిర్మాణానికి రూ.10 లక్షలతో పనులు ప్రారంభించారు. పేద కుటుంబాల్లో వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. వివిధ గ్రామాల్లో పండుగలు, ఉత్సవాల నిర్వహణకు రూ.1.50 లక్షలు వెచ్చించారు. కరోనా విపత్కర సమయంలోనూ పేదలకు భోజనం, ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

సంపాదనలో కొంత సమాజం కోసమే!

ఎంసీఏ, ఎల్ఎల్‌బీ ఉన్నత విద్యను అభ్యసించిన బొమ్మన మధుమోహన్ రెడ్డి అలగనూరు రిజర్వాయర్‌లో కాంట్రాక్టరుగా పనిచేస్తున్నారు. వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యలను విస్మరించకుండా తనవంతు సహకారం అందిస్తున్నారు. నాలుగు గ్రామాల్లో సుమారు రూ.5 కోట్లతో వివిధ అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి.

ప్రజాసేవే నిజమైన సంతృప్తి

'నాకు ఉన్నదాంట్లో పది మందికి సాయం చేయాలన్నదే నా ఆశయం. నేను పుట్టిన ఊరు అభివృద్ధి చెందాలి. పేదల కళ్లల్లో ఆనందం కనిపించాలి. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించాలి. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి. గ్రామాల అభివృద్ధికి నా వంతు సహకారం ఎప్పటికీ కొనసాగిస్తా. ప్రజలకు సేవ చేయడంలోనే నాకు నిజమైన సంతృప్తి ఉంది' అని బొమ్మన మధుమోహన్ రెడ్డి పేర్కొంటున్నారు. స్వగ్రామానికే పరిమితం కాకుండా పొరుగున ఉన్న గ్రామాల అభివృద్ధికి సైతం చేయూతనిస్తూ సాగుతున్న ఆయన సేవా కార్యక్రమాలు స్థానికంగా చర్చనీయాంశంగా నిలుస్తున్నాయి.

వెల్దుర్తిలో జోరుగా టీవీ రమేష్ ఎన్నికల ప్రచారం.. 6, 7వ వార్డులలో విస్తృత పర్యటన









వాల్మీకి, ఎస్సీ, నాయీబ్రాహ్మణ, మైనారిటీ సోదరుల నుంచి అపూర్వ స్పందన

వార్డు సభ్యుల గెలుపుతో పాటు తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన

తరతరాల నుంచి తమ కుటుంబానికి ప్రజల సహకారం మరువలేనిదన్న రమేష్

కర్నూలు ప్రతినిధి/ ?వెల్దుర్తి, నవంబర్ 18 (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ప్రముఖ పారిశ్రామికవేత్త తిరివీధి రమేష్ (టీవీ రమేష్) ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇందులో భాగంగా ఆయన వెల్దుర్తిలోని 6 మరియు 7వ వార్డులలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల ప్రజలు, ముఖ్యంగా వాల్మీకి సోదరులు, ఎస్సీ సోదరీసోదరులు, నాయీ బ్రాహ్మణులు మరియు మైనారిటీ వర్గాల ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా నిర్వహించిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ తన తాత, తండ్రి కాలం నాటి నుంచీ వెల్దుర్తి ప్రజలు, ముఖ్యంగా వాల్మీకి సోదరులు తమ కుటుంబానికి ఎల్లవేళలా వెన్నంటి నిలుస్తూ వస్తున్నారని గుర్తుచేసుకున్నారు. అదేవిధంగా ఎస్సీ, నాయీబ్రాహ్మణ మరియు అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు తనకు ఎప్పుడూ ఉంటాయన్న నమ్మకం ఉందన్నారు. ?6వ వార్డు సభ్యురాలిగా వాల్మీకి సుభాషిణిని, 7వవార్డు సభ్యురాలిగా తిరువీధి పూర్ణలత బరిలో నిలుపుతున్నట్లు పేర్కొంటూ, వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించడంతో పాటు, తనను సర్పంచ్‌గా గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అన్ని వర్గాలను కలుపుకుంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

14, 15వ వార్డుల్లో బొమ్మన రమాకాంత్ రెడ్డి విస్తృత ప్రచారం









తండ్రి ఆశయ సాధనే లక్ష్యం.. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

కర్నూలు ప్రతినిధి/ వెల్దుర్తి, నవంబర్ 18 (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి పట్టణంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని 14, 15వ వార్డుల్లో సొసైటీ చైర్మన్, వెల్దుర్తి సర్పంచ్ అభ్యర్థి బొమ్మన రమాకాంత్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. కీర్తిశేషులు బొమ్మన శివశంకర్ రెడ్డి కుమారుడైన ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డుల్లోని సమస్యల పరిష్కారానికి, పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా వార్డులకు చెందిన ఎంపీటీసీ రాంబాబు, టీడీపీ నాయకులు తిమోతి, సతీష్‌లు బొమ్మన రమాకాంత్ రెడ్డితో పాటు టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు బలరాం గౌడ్ తదితరులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బొమ్మన రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి కీర్తిశేషులు బొమ్మన శివశంకర్ రెడ్డి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలు, ఆశీస్సులు తనపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెకానిక్ నారాయణ, బజారు, రామచంద్ర నాయుడు, చిన్న గోపాల్ గౌడ్, వై.ఎస్. నాయుడు, రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో 4, 5వ వార్డుల్లో బొమ్మన రవిరెడ్డి పర్యటన

వార్డుల్లో ప్రజలతో మమేకం.. తనకు అవకాశం కల్పించాలని అభ్యర్థన





కర్నూలు ప్రతినిధి/ వెల్దుర్తి, నవంబర్ 18 (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి, మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గ్రామంలోని 4, 5వ వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రజలను కలుసుకుంటూ తనకు మద్దతు తెలపాలని, అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తనకు ఒక్క అవకాశం కల్పించాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామళ్లకోట సర్పంచ్ అభ్యర్థిగా సావిత్రమ్మ

పుల్లగుమ్మిపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన టీడీపీ నాయకుడు రామకృష్ణ ఆచారి





కర్నూలు ప్రతినిధి/ వెల్దుర్తి, నవంబర్ 18 (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి మండలంలోని రామళ్లకోట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సావిత్రమ్మ పేరును ప్రకటించినట్లు ఆమె భర్త, టీడీపీ నాయకుడు రామకృష్ణ ఆచారి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం గ్రామంలోని పుల్లగుమ్మిపేటలో ఆయన పర్యటించి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ తమ కుటుంబాన్ని ఆదరించి, సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన సావిత్రమ్మకు ప్రజలు తమ మద్దతు తెలియజేసి ఆశీర్వదించాలని కోరారు. గ్రామ ప్రజల సహకారంతో ఎన్నికల్లో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆగని సూచీల పరుగు

85,836 వద్దకు సెన్సెక్స్, 26,216కి నిఫ్టీ
చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరుకున్న సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ల ర్యాలీ నిరాటంకంగా కొనసాగుతున్నది. గురువారం మరో ఉన్నత శిఖరాలను అధిగమించింది. బ్యాంకింగ్ షేర్లు ఇచ్చిన దన్నుతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలతో సెన్సెక్స్ 86 వేల పాయింట్లకు చేరువైంది. నెలవారీ డెరివేటివ్ కాంట్రాక్టు గడువు ముగుస్తుండటంతో మదుపరులు ఎగబడి కొనుగోళ్లు జరిపారు. దీంతో ఇంట్రాడేలో 86 వేల పాయింట్లకు చేరువలో వచ్చిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 666.25 పాయింట్లు అధిగమించి 85,836.12 వద్ద ముగిసింది. ఇది కూడా సూచీలకు గరిష్ఠ స్థాయి ముగింపు కావడం విశేషం. ఆరో రోజూ నిఫ్టీది అదే జోరు వరుసగా ఆరో రోజు కూడా భారీగా లాభపడిన నిఫ్టీ.. రికార్డు గరిష్ఠ స్థాయికి చేరుకున్నది. ఇంట్రాడేలో 246.75 పాయింట్లు లాభపడిన సూచీ.. చివర్లో మార్కెట్ ముగిసే సమయానికి 211.90 పాయింట్లు ఎగబాకి 26,216.05 వద్ద స్థిరపడింది.

టాప్ గెయినర్‌గా మారుతి

దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం మారుతి సుజుకీ షేరు అత్యధికంగా లాభపడింది. కంపెనీ షేరు ధర 5 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు టాటా మోటర్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, నెస్లె షేర్లు కూడా అత్యధికంగా లాభపడిన షేర్లలో ఉన్నాయి.

లైఫ్ సైన్సెస్‌లోకి 10 వేల కోట్లు: మంత్రి శ్రీధర్‌బాబు



గత నాలుగేండ్లలో లైఫ్ సైన్సెస్ రంగంలోకి రూ.10 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. గురువారం మంత్రి హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన 'ఇండియా ల్యాబ్ ఎక్స్‌పో-2024ను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..లైఫ్ సైన్సెస్, మెడ్ టెక్ స్టార్టప్‌లలో తెలంగాణ వాటా 19 శాతంగా ఉన్నదని, దేశీయంగా ఉత్పత్తి అవుతున్న ఔషధ, ఎగుమతుల్లో రాష్ట్ర వాటా 40 శాతంగా ఉండటంతో రాష్ట్రం ఫార్మా తయారీ హబ్‌గా ఎదుగుతున్నదన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు రాష్ట్రం అత్యంత అనుకూలంగా ఉన్నదని, మానవ వనరులకు కొదవే లేదని వెల్లడించారు. జినోమ్ వ్యాలీ నాలుగో దశ విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని చెప్పారు.

6 కాదు.. 3 రోజులే

డెట్ సెక్యూరిటీల పబ్లిక్ ఇష్యూ
లిస్టింగ్ సమయాన్ని తగ్గించిన సెబీ



డెట్ సెక్యూరిటీస్ పబ్లిక్ ఇష్యూ, నాన్-కన్వర్టబుల్ రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్ల లిస్టింగ్‌కున్న సమయాన్ని 3 రోజులకు తగ్గించాలని మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ నిర్ణయించింది. ప్రస్తుతం ఇది 6 రోజులుగా ఉన్నది. పబ్లిక్ ఇష్యూ జారీదారులు నిధులను మరింత త్వరగా అందిపుచ్చుకోవడానికి ఇది దోహదం చేయనున్నది.ఈ ఏడాది నవంబర్ 1 నుంచి కొత్త టైమ్‌లైన్స్ అమల్లోకి రానున్నాయి. అయితే తొలి ఏడాది ఈ టైమ్‌లైన్‌ను ఇష్యూయర్స్ పాటించవచ్చు లేదా పాటించకుండా ఉండవచ్చు. కానీ వచ్చే ఏడాది నవంబర్ 1 నుంచి మాత్రం తప్పక పాటించాల్సిందేనని సెబీ తాజాగా స్పష్టం చేసింది.రామగుండం ఎన్టీపీసీకి ఎనర్జీ లీడర్‌షిప్ అవార్డులు జ్యోతినగర్, సెప్టెంబర్ 26: రామగుండం ఎన్టీపీసీకి ఇంధన ఉత్పాదకత, సంరక్షణ, పరిరక్షణల్లో మూడు ఎనర్జీ లీడర్‌షిప్ అవార్డులు లభించాయి. న్యూఢిల్లీలో జరిగిన ఎకనామిక్ టైమ్స్ ఎనర్జీ లీడర్‌షిప్ అవార్డ్స్-2024లో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చేతులమీదుగా సంస్థ ఈడీ కేదార్ రంజన్‌పాడు అవార్డులను అందుకున్నారు. విద్యుత్తు, పునరుత్పాదకత, ఇండస్ట్రియల్ విభాగాల్లో ఇవి దక్కాయి.

ఆజియోలో హెచ్‌అండ్‌ఎం

రిలయన్స్ రిటైల్‌కు చెందిన ప్రీమియం ఫ్యాషన్ ఈ-టెయిలర్ ఆజియో.. స్వీడన్ ఫ్యాషన్ దిగ్గజం హెచ్‌అండ్‌ఎంతో జట్టు కట్టింది. దీంతో ఆజియో వేదికపై ఇక హెచ్‌అండ్‌ఎం బ్రాండ్ ఉత్పత్తులు లభించనున్నాయి. ఉమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, హోం డెకరేషన్ తదితర 10వేల కలెక్షన్స్‌ను ఆజియోపై హెచ్‌అండ్‌ఎం పెడుతున్నది. ఈ పండుగ సీజన్‌లో సరసమైన ధరలకు నాణ్యమైన బ్రాండెడ్ ఉత్పత్తులను కొనుగోలుదారులు ఆజియో ద్వారా అందుకోవచ్చన్న విశ్వాసాన్ని సదరు సంస్థలు గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వ్యక్తం చేశాయి.

ఇండిగో సీఓఓగా ఇసిడ్రో
పార్కెరస్ నవంబర్ నుంచి బాధ్యతల స్వీకరణ



దేశీయ విమానయాన సంస్థ ఇండిగో కొత్తగా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) ఇసిడ్రో పార్కెరస్‌ను నియమించింది. ఈ ఏడాది చివరిలో రిటైర్ కానున్న వూల్ఫ్ గాంగ్ ప్రోక్ స్కార్ స్థానంలో ఇసిడ్రో పార్కెరస్‌ను నియమించినట్లు గురువారం తెలిపింది. రెగ్యులేటరీ అనుమతుల తర్వాత ఇసిడ్రో పార్కెరస్ నియామకం నవంబర్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తుందని వెల్లడించింది. ఇసిడ్రో పార్కెరస్‌కు పౌర విమానయాన రంగంలో ఆపరేషన్స్, కమర్షియల్, వ్యూహం, ఆర్థికాంశాల్లో 25 ఏండ్ల అనుభవం ఉంది. గత ఏప్రిల్ లో ఇండిగోలో చేరారు. అప్పటి నుంచి ఇండిగో చీఫ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్‌గా పని చేస్తున్నారు. ఇండిగోలో చేరడానికి ముందు ఇసిడ్రో పార్కెరస్.. యూరోపియన్ విమానయాన సంస్థ వోలోటీ సీఓఓగా పని చేశారు. అంతకు ముందు మెకెన్సీ, ఉరాలిటా సంస్థల్లో పని చేశారని ఇండిగో తెలిపింది.ప్రస్తుతం ఇండిగో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ప్రోక్ స్కావేర్ ఏడేండ్లుగా సేవలందిస్తున్నారు. 2018లో ఇండిగోలో చేరడానికి ముందు ప్రస్తుతం నేలకు పరిమితమైన గోఫస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కం మేనేజింగ్ డైరెక్టర్‌గా 2017 డిసెంబర్ లో వైదొలిగారు. భారత్ పౌర విమానయాన రంగంలో ప్రోక్ స్కావేర్ 15 ఏండ్ల అనుబంధం కలిగి ఉన్నారు. ఇండిగో సుస్థిర వృద్ధిలో ప్రోక్ స్కావేర్ కీలక పాత్ర పోషించారని సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు.

సీన్ రివర్స్.. హైదరాబాద్‌లో హౌసింగ్ ఆగమాగం

హైదరాబాద్‌లో ఇండ్లకు తగ్గిన గిరాకీ
ఈ జూలై-సెప్టెంబర్‌లో అమ్మకాలు 22 శాతం పతనం
దేశీయ ప్రధాన నగరాల్లో ఇది రెండో అత్యధికం
అనరాక్ తాజా గణాంకాల్లో వెల్లడి



నిన్న ప్రాప్‌ఈక్విటీ.. నేడు అనరాక్.. రేపు ???. నివేదిక ఏదైనా.. హైదరాబాద్ నిర్మాణ రంగంలో మందగమనం మాత్రం నిజమేనని తేలుస్తున్నాయి. ఏడాది కిందటిదాకా దేశీయ రియల్ ఎస్టేట్‌ను శాసించిన హైదరాబాద్‌లో ఇప్పుడు ఇండ్ల గిరాకీ అంతంతమాత్రం అన్నట్టుగా తయారైంది మరి. అవును.. హైదరాబాద్‌లో ఇండ్లంటే హాట్‌కేకులే. అంతా ఎగబడి కొనేస్తారు. అయితే ఇదంతా గతం. ఇప్పుడు సీన్ రివర్సైంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ అనరాక్ తాజాగా విడుదల చేసిన గణాంకాలు ఇందుకు అద్దం పడుతున్నాయి.

కానరాని డిమాండ్

ఇండ్ల అమ్మకాల్లో ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలను దాటేసి వృద్ధిపథంలో పరుగులు పెట్టిన హైదరాబాద్‌లో ప్రస్తుతం ఆ స్థాయి డిమాండే కనిపించడం లేదు. దేశీయ ప్రధాన నగరాల మాటెలా ఉన్నా.. హైదరాబాద్ రియల్టీ మాత్రం ఎప్పుడూ జోష్‌తోనే ఉండేది. కానీ ఇప్పుడు క్షీణతలో ముందుంటున్నది. నాడు మార్కెట్ పరిస్థితులతో నిమిత్తం లేకుండా హైదరాబాద్‌లో ఇండ్ల కొనుగోళ్లు భారీగా జరిగితే.. నేడు తగ్గుతున్నట్టు స్పష్టంగా తెలుస్తున్నది. గత పదేండ్లలో నిర్మాణ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిన విషయం తెలిసిందే. వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో అవలంభించిన విధానాలూ కలిసొచ్చాయి. హౌసింగ్ మార్కెట్ విపరీతం గా పెరిగిపోయింది. అయితే ప్రభుత్వం మారడంతో మార్కెట్‌లో నిస్తేజం ఆవరించింది. హైడ్రా కూల్చివేతలతో ఇది పతాక స్థాయికి చేరిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

కోల్‌కతా తర్వాత..

హైదరాబాద్‌సహా టాప్-7 నగరాల రియల్టీపై గురువారం అనరాక్ ఓ డాటాను విడుదల చేసింది. ఇందులో ఈ జూలై-సెప్టెంబర్‌లో గృహ విక్రయాలు గతంతో పోల్చితే 22 శాతం పడిపోయినట్టు తేల్చింది. కోల్‌కతా (25 శాతం) తర్వాత ఇదే అత్యధికం. పోయినసారి 16,375 యూనిట్ల అమ్మకాలు జరిగితే.. ఈసారి అవి 12,735 యూనిట్లుగానే ఉన్నాయన్నది.

పండుగ సీజన్.. 78 వేలకు బంగారం

మరో రూ.400 పెరిగిన తులం విలువ
రికార్డు స్థాయికి దూసుకుపోయిన ధర

బంగారం ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు ఎన్నడు లేని గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో దేశీయంగా వరుసగా రెండోరోజూ రూ.78 వేల మార్క్‌ను అధిగమించాయి. దేశ రాజధాని ఢిల్లీలో తులం పుత్తడి ధర రూ.400 ఎగబాకి రూ.78,250 పలికింది. పండుగ సీజన్ కూడా తొడవడంతోపాటు గ్లోబల్ మార్కెట్లో ధరలు పుంజుకోవడం వల్లనే ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది.ధవారం గోల్డ్ ధర రూ.77,850 పలికింది. బంగారంతోపాటు వెండి ధరలు మరింత అధికమయ్యాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి మద్దతు లభించడంతో కిలో వెండి రూ.1,000 అధికమై రూ.94 వేలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ గోల్డ్ ధర రూ.77,020 వద్ద కొనసాగుతుండగా, 22 క్యారెట్ ధర రూ.70,600 వద్ద ఉన్నది. కిలో వెండి ధర రూ.1,01,000కి చేరుకున్నది. మరోవైపు, అంతర్జాతీయ మార్కెటైన కోమెక్స్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,701.20 డాలర్లకు చేరుకోగా, వెండి 32.86 డాలర్ల వద్ద ఉన్నది.ద్రవ్యోల్బణం కట్టడి చేయడానికి ఇప్పటి వరకు వడ్డీరేట్లను పెంచుకుంటూ పోయిన పలు సెంట్రల్ బ్యాంక్‌లు ప్రస్తుతం వడ్డీరేట్లలో కోతలు పెడుతుండటం, దీనికి తోడు పశ్చిమాసియా దేశాల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం కూడా పసిడికి డిమాండ్ నెలకొన్నదని బులియన్ వర్తకులు వెల్లడించాయి. రూపాయితో పోలిస్తే డాలర్ విలువ క్రమంగా పడిపోతుండటం కూడా మరో కారణమన్నారు.



దీపావళి వరకు ఇదే స్థాయిలో..

ప్రస్తుతం రికార్డు స్థాయిలో పెరిగిన ధరలు దీపావళి నాటికి 76-78 వేల స్థాయిలోనే ఉండనున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ కమోడిటీ హెడ్ అనూజ్ గుప్తా తెలిపారు. ఫెడ్ వడ్డీరేట్లు తగ్గించినప్పటి నుంచి పుత్తడి ధర దూసుకుపోతున్నదన్నారు. అయినప్పటికీ ఈ ఏడాది బంగారం ధరలు 27 శాతం వరకు పెరగడంతో కొనుగోళ్లు నిలిచిపోయాయన్నారు. అలాగే వెండి రూ.92-95 వేల స్థాయి లో ఉంటుందని అంచనావేస్తున్నారు.

ఐ-ఫోన్లపై భారీ డిస్కౌంట్లు
ఫ్లిప్‌కార్ట్ అమెజాన్ ల్లో ఇవీ రాయితీ ధరలు

ఆపిల్ ఐ-ఫోన్ అంటే ఎవరికైనా ఇష్టమే.. ఈ గ్లోబల్ టెక్ దిగ్గజం తయారు చేసే ఐ-ఫోన్లు భారీ ధరలతో వస్తుంటాయి. కానీ డిస్కౌంట్ ధరలపై అందుబాటులోకి వస్తే సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ భావిస్తుంటారు. ప్రస్తుతం పండుగల సీజన్ సందర్భంగా ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్ ఫ్లిప్ కార్ట్, అమెజాన్ ఆఫర్లు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో ఆపిల్ ఐ-ఫోన్లపై డిస్కౌంట్ ఎంత లభిస్తుందో తెలుసుకుందామా..ఈ నెల తొమ్మిదో తేదీన ఐ-ఫోన్ 16 సిరీస్ ఫోన్ల ఆవిష్కరణ సందర్భంగా ఐ-ఫోన్ 15 ధర భారీగా తగ్గించింది ఆపిల్. ఐ-ఫోన్ 16 ఫోన్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.69,900 కాగా, ఫ్లిప్ కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ లో రూ.54,999లకే అందుబాటులో ఉంది. దీనికి తోడు ఎక్స్చేంజ్ ఆఫర్ కింద మరో రూ.3,000, హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్ కార్డుతో కొనుగోలు చేస్తే రూ.2000 రాయితీ పొందొచ్చు. అంటే రూ.49,999లకే ఐ-ఫోన్ 15 సొంతం చేసుకోవచ్చు.ఆపిల్ ఐ-ఫోన్ 15 ప్రో ఫోన్ రూ.1,34,000 నుంచి రూ.99,999లకు దిగి వచ్చింది. ఇన్ స్టంట్ క్యాష్ బ్యాక్ రూ.5000, ఎక్స్చేంజ్ బోనస్ రూ.5000 కలుపుకుని రూ.89,999లకు లభిస్తుంది. ఇక ఐ-ఫోన్ 15 ప్రో మ్యాక్స్ ఫోన్ లాంచింగ్ ధర రూ.1,59,900 నుంచి రూ.1,09,999లకు దిగి వచ్చింది.



ఐ-ఫోన్ 13 ఫోన్‌పై ఇలా డిస్కౌంట్

మూడేండ్ల క్రితం ఆపిల్ ఐ-ఫోన్ 13 ఫోన్ మార్కెట్లో ఆవిష్కరించారు. దీని లాంచింగ్ ధర రూ.59,600. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ 2024లో రూ.41,999లకే ధర తగ్గించారు. ఎస్బీఐ కార్డులతో కొనుగోలు చేస్తే రూ.1,250 డిస్కౌంట్ లభిస్తుంది. ఈఎంఐ ఆప్షన్ ద్వారా కొనుగోలు చేసే వారికి మరో రూ.2,000 డిస్కౌంట్ అందిస్తుంది. అంటే రూ.38,749లకే లభిస్తుందీ ఫోన్.

విజయా సేల్స్, రిలయన్స్ డిజిటల్‌లో డిస్కౌంట్లు ఇలా

ప్రస్తుతం క్రోమాలో ఐ-ఫోన్ 13 ఫోన్ రూ.49,900లకు లభిస్తుంది. విజయ్ సేల్స్ కింద ఐ-ఫోన్ 13 ఫోన్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.48,900లకు సొంతం చేసుకోవచ్చు. ఫ్లిప్ కార్ట్, రిలయన్స్ డిజిటల్ సేల్ లో రూ.49,900 పలుకుతుంది. ఈ ధరలతో పోలిస్తే ఐ-ఫోన్ 13 ఫోన్ మీద అమెజాన్ భారీ డిస్కౌంట్ అందిస్తోంది.

ఈ లావాదేవీలకు ఈ నెల 30
చివరి తేదీ లేదంటే మీకే నష్టం

ప్రతి నెలలో వడ్డీ రేట్లతోపాటు అనేక ఆర్థిక లావాదేవీలు జరుగుతుంటాయి. ఈ క్రమంలో ఈ నెలలో ముగియనున్న కీలక వడ్డీ రేట్ల స్కీంలతోపాటు అనేక అంశాలు ఉన్నాయి. ఆ వివరాలేంటో ఇక్కడ చుద్దాం.దేశంలో ప్రతి నెల ఆర్థిక లావాదేవీలు, బ్యాంకుల క్రెడిట్ కార్డు చెల్లింపులు, నిబంధనల మార్పు వంటి అంశాలు అనేకం ఉంటాయి. ఈ క్రమంలోనే ఆదాయపు పన్ను శాఖ సెప్టెంబర్ 2024కి సంబంధించిన కీలక గడువులు ఈనెల 30తో పూర్తి కానున్నాయి. అయితే కొత్తగా ఎలాంటి నిబంధల గడువు ముగియనుంది. ఏ స్కీమ్స్ గడువు పూర్తి కానుందనే వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ ప్రస్తుతం ఈ నెలలో ప్రత్యేక %ఖీణ% వడ్డీ రేట్లను అందిస్తుంది. ఈ వడ్డీ రేట్లు ఈనెల చివరి వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. వాటిలో 300 రోజులలో సాధారణ ప్రజలకు 7.05%, సీనియర్‌లకు 7.55%, సూపర్ సీనియర్ సిటిజన్‌లకు 7.80% వడ్డీ రేట్లను అందిస్తున్నారు. ఇక 400 రోజుల పాటు %ఖీణ%లో సాధారణ ప్రజలకు 7.25%, సీనియర్‌లకు 7.75%, సూపర్ సీనియర్ సిటిజన్‌లకు 8.00% వడ్డీ రేట్లను అందిస్తున్నారు. వీటి చివరి తేదీ సెప్టెంబర్ 30, 2024. అంతకుముందు తేదీ జూన్ 30, 2024.ఇక బ్యాంక్ 300 రోజులు, 375 రోజులు, 444 రోజుల ప్రత్యేక కాలపరిమితి ఉత్సవ్ %ఖీణ%లను అందిస్తున్నారు. సాధారణ పౌరులకు 300 రోజులలో మెచ్యూర్ అయ్యే ఉత్సవ్ %ఖీణ%లపై బ్యాంక్ 7.05% అందిస్తుంది. దీనిలో సీనియర్ సిటిజన్లు 7.55% పొందుతారు. ఇక 375 రోజులలో మెచ్యూర్ అయ్యే ఉత్సవ్ %ఖీణ%లపై 7.15% వడ్డీ రేటును అందిస్తుండగా, సీనియర్ సిటిజన్లు 7.65% పొందుతారు. వీటి గడువు జూన్ 30 వరకు ఉండగా, ఇటివల సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు.

ఫైనాన్షియల్ డెడ్ లైన్

మరోవైపు ఆగస్టు, 2024 నెలలో సెక్షన్ 194-%x%% కింద మినహాయించబడిన పన్నుకు సంబంధించి చలాన్ కమ్ స్టేట్‌మెంట్‌ను అందించడానికి గడువు తేదీ సెప్టెంబర్ 30, 2024 ఆగస్టు, 2024 నెలలో సెక్షన్ 194-%xదీ% కింద మినహాయించబడిన పన్నుకు సంబంధించి చలాన్-కమ్-స్టేట్‌మెంట్‌ను అందించడానికి గడువు తేదీ సెప్టెంబర్ 30, 2024 ఆగస్టు, 2024 నెలలో సెక్షన్ 194%వీ% కింద మినహాయించబడిన పన్నుకు సంబంధించి చలాన్-కమ్-స్టేట్‌మెంట్‌ను అందించడానికి గడువు తేదీ సెప్టెంబర్ 30, 2024 ఆగస్టు, 2024 నెలలో సెక్షన్ 194%ూ% (నిర్దిష్ట వ్యక్తి ద్వారా) కింద మినహాయించబడిన పన్నుకు సంబంధించి చలాన్-కమ్-స్టేట్‌మెంట్‌ను అందించడానికి గడువు తేదీ సెప్టెంబర్ 30, 2024 కార్పొరేట్ అసెస్సీ లేదా నాన్ కార్పొరేట్ మదింపుదారుల విషయంలో 2024-25 అసెస్‌మెంట్ సంవత్సరానికి సెక్షన్ 44%ూదీ% కింద ఆడిట్ నివేదికను దాఖలు చేయడానికి కూడా గడువు తేదీ ఈ నెలనే లాస్ట్ గత సంవత్సరం ఆదాయాన్ని వచ్చే ఏడాది లేదా భవిష్యత్తులో వర్తింపజేయడానికి సెక్షన్ 11(1)కి వివరణ కింద అందుబాటులో ఉన్న ఎంపికను అమలు చేయడానికి ఫారమ్ 9%ూ%లో దరఖాస్తు ఈ నెలలోనే సమర్పించాలి సెక్షన్ 10(21) లేదా సెక్షన్ 11(1) (నవంబర్ 30, 2024లోపు రిటర్న్ చెల్లించాల్సి ఉంటే) భవిష్యత్తులో దరఖాస్తు కోసం ఆదాయాన్ని సేకరించేందుకు ఫారమ్ 10లోని స్టేట్‌మెంట్ ప్రకారం ట్రస్టులు, సంస్థలు, విశ్వవిద్యాలయాలు లేదా ఆసుపత్రులు ఫారమ్ 10దీ/10దీదీ%లో ఆడిట్ నివేదికను ఈనెలలోనే అందించాలి.



Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com